నవతెలంగాణ సమగ్ర తెలు...
epaper.navatelangana.com

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

స్పందించి రైతులను మోసం చేస్తున్న జిల్లింగ్ మిల వ్యాపారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైతు సమస్యలు తెలుసుకుంటున్న మేనేజ్ విద్యార్థులు

**నవతెలంగాణ -బిజినేపల్లి**

జాతీయ విస్తరణ యాజమాన్య సంస్థ ( మేనేజ్, హైదరాబాద్)లో అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ చదువుతున్నా 20 మంది విద్యార్థుల బృందం పాలెం వ్యవసాయ కళాశాలలో ఉంటూ ఫిబ్రవరి 24నుంచి వారం రోజుల గ్రామ యాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి రైతులతో వివిధ సమస్యలను చర్చిస్తున్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ రెండో సంవత్సరం కోర్సులో భాగంగా వారం రోజుల పాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, మార్కెటింగ్, పంట సాగు, వాటి తెగుళ్ల, విత్తనాలు, ఎరువులు వాడకం వ్యవసాయ లావాదేవీలు ప్రభుత్వ పథకాలపై తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేవీకే పాలెంలో చేపడుతున్న వివిధ విస్తరణ కార్యక్రమాలు, ప్రదర్శనాక్షేత్రాల నిర్వహణ, భూసార పరీక్షా కేంద్రం, వరి విత్తనోత్పత్తి, తదితర క్షేత్రాల నిర్వహణ గురుంచి శాస్త్రవేత్త డాక్టర్ టి. ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఈ పర్యటనలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ బి. రాజశేఖర్, పీజీడీఎం బ్యాచ్ కో-ఆర్డినేటర్ ప్రసాద్, విద్యార్థులు యశ్వంత్, భార్గవ్, ప్రవీణ్, సచిన్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



# గడ్డిపల్లి కేవీకేను సందర్శించిన విద్యార్థుల బృందం

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : జాతీయ విస్తరణ యాజమాన్య సంస్థ హైదరాబాద్‌లో అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వ్యవసాయ అనుబంధ విషయాల అధ్యయనానికి మండలంలోని గడ్డిపల్లి కేవీకేను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకేలో చేపడుతున్న కార్యక్రమాలను గురించి ఇన్‌చార్జి పీసీ లవకుమార్ వివరించారు. అనంతరం కేవీకేలోని భూసార పరీక్షా కేంద్రం, వరి విత్తనోత్పత్తి, అజోల్లా ఉత్పత్తి, పట్టు పురుగులు, మిశ్రమ చేపల పెంపకం, జీవన ఎరువుల ఉత్పత్తి, ఉద్యాన వన మొక్కల నర్సరీలను చూసి వాటికి సంబంధించిన విషయాలను సంబంధిత శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. 10రోజుల పాటు ఇక్కడే ఉంటూ కేవీకే సహకారంతో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, మార్కెటింగ్, రైతుల సమస్యలు, పంటల సాగు, అగ్రో ఇండస్ట్రీస్‌ల గురించి అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, సీహెచ్.నరేశ్, డి.నరేశ్, టి.మాధురి, ఎస్.సుగంధి, 29మంది అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.



గడ్డిపల్లి కేవీకేలో అజోల్లా పెంపకం గురించి వివరిస్తున్న శాస్త్రవేత్త లవకుమార్

నిజం | సూర్యాపే

## కేవీకే ని సందర్శించిన
## అగ్రి బిజినెస్ మేనేజ్ మెంట్ పి జీ విద్యార్థుల బృందం

**గరిడేపల్లి మండలం ఫిబ్రవరి 25 నిజం న్యూస్**

మండల పరిధిలోని గడ్డిపల్లి లో కృషి విజ్ఞాన కేంద్రాన్ని జాతీయ విస్తరణ యాజమాన్య సంస్థ లో అగ్రి బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యార్థుల బృందం కెవికె క్షేత్రాన్ని సందర్శించి అధ్యయనం చేసినట్లు ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి లవకుమార్ తెలియజేసారు.మేనేజ్ హైద్రాబాదు లో అగ్రీ బిజినెస్ మేనేజ్ మెంట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ రొండవ సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న విద్యార్థిని విద్యార్థులు బృందం కోర్సు లో భాగంగా 10 రోజులపాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, మార్కెటింగ్, రైతుల సమస్యలు, పంటల సాగు, ఆగ్రో ఇండస్ట్రీస్ అద్యనం చేయటానికి గ్రామీణ సందర్శన కార్యక్రమాన్ని కేవీకే సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కెవికె చేపడుతున్న వివిధ విస్తరణ కార్యక్రమాలు, ప్రదర్శనా క్షేత్రాల నిర్వహణ, ప్రాజెక్టుల నిర్వహణ మరియు వివిధ పంటల ఉత్పత్తి క్షేత్రాల గురించి వివరించారు. తదపరి విద్యార్థిని విద్యార్థుల బృందానికి కెవికె లో నీ భూసార పరీక్షా కేంద్రం,



వరి విత్తనోత్పత్తి , అజోల్లా ఉత్పత్తి, పట్టుపురుగుల పెంపకం, మిశ్రమ చేపల పెంపకం,జీవన ఎరువుల ఉత్పత్తి, ఉద్యానవన నర్సరీ మొక్కల పెంపకం మొదలగు క్షేత్రాల నిర్వహణ గురుంచి శాస్త్రవేత్త లు ఏ కిరణ్,%ఎష్ట్ర% నరేష్, డి నరేష్, డా టి మాధురి, ఎన్ సుగంధి లు వివరించారు. ఈ పర్యటనలో ఆగ్రీ బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యార్థులు కావ్యమాల, భావన, ఏంజెల్, రహేన, ప్రేరణ, మోహన్ రెడ్డి, సమిరన్ ల తో పాటు 29 మంది పాల్గొన్నారు.

# కేవీకేని సందర్శించిన అగ్రి బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యార్థులు

గరిడేపల్లి - జ్యోతిన్యూస్



జాతీయ విస్తరణ యాజమాన్య సంస్థలో ఆగ్రి బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యార్దుల బృందం కెవికె క్షేత్రాన్ని సందర్శించి అధ్యయనం చేసినట్లు ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి లవకుమార్ తెలిపారు. హైద్రాబాదులో అగ్రీ బిజినెస్ మేనేజ్ మెంట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ రొండవ సంవత్సరం విద్యార్దుల బృందం కోర్సులో భాగంగా 10 రోజులపాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, మార్కెటింగ్, రైతుల సమస్యలు, పంటల సాగు, ఆగ్రో ఇండస్ట్రీస్ అద్యయనం చేయటానికి గ్రామీణ సందర్శన కార్యక్రమాన్ని కేవీకే సహ కారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కెవికె చేపడు తున్న వివిధ విస్తరణ కార్యక్రమాలు, ప్రదర్శనా క్షేత్రాల నిర్వహణ, ప్రాజెక్టుల నిర్వహణ మరియు వివిధ పంటల ఉత్పత్తి క్షేత్రాల గురించి వివరించారు. కెవికెలోని భూసార పరీక్షా కేంద్రం, వరి విత్త నోత్పత్తి , అజోల్లా ఉత్పత్తి, పట్టుపురుగుల పెంపకం, మిశ్రమ చేపల పెంపకం, తదితర క్షేత్రాల నిర్వహణ గురుంచి శాస్త్రవేత్తలు ఏ కిరణ్, సిహెచ్ నరేష్, డి నరేష్, టి మాధురి, ఎన్ సుగం ధిలు వివరించారు. ఈ పర్యటనలో విద్యార్థులు కావ్య మాల, భావన, ఏంజెల్, రహేన, ప్రేరణ, మోహన్ రెడ్డి, సమిరన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కేవీకే క్షేత్రాల సందర్శన



గడ్డిపల్లి కేవీకేలో షేడ్ నెట్ కింద అజోల్లా ఉత్పత్తిపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త లవకుమార్

**గరిడేపల్లి, న్యూస్‌టుడే:** జాతీయ విస్తరణ యాజమాన్య సంస్థలో అగ్రి బిజినెస్ మేనేజ్ మెంట్ పీజీ చేస్తున్న విద్యార్థుల బృందం గడ్డిపల్లి కేవీకేలోని క్షేత్రాలను శనివారం సందర్శించింది. పదిరోజుల పాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులకు అందుబాటులో ఉండే పథకాలు, మార్కెటింగ్, రైతు సమస్యలు, పంటల సాగు తదితర అంశాలపై అగ్రో ఇండస్ట్రీస్ అధ్యయనం చేయనుందని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ తెలిపారు. అనంతరం కేవీకేలోని భూసారపరీక్షా కేంద్రం, జీవన ఎరువుల తయారీ, అజోల్లా, విత్తనోత్పత్తి, చేపల పెంపకం, పట్టుపురుగుల పెంపకం, ఉద్యాన పంటల సాగు, నర్సరీల పెంపకం తదితర క్షేత్రాలను సందర్శింపచేసి అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, సీహెచ్.నరేష్, డీ.నరేష్, టి.మాధురి, సుగంధి పాల్గొన్నారు.